
మాట్లాడుతున్న సినీనటుడు డాక్టర్ మోహన్‌బాబు

రేపు శ్రీరామ పట్టాభిషేకం

బంజారాహిల్స్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): అయోధ్య శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన పురస్కరించుకొని విశాఖ శారదాపీఠ పాలిత ఫిలింనగర్ దైవసన్నిధానంలో కోదండరామస్వామి దేవాలయంలో 22వ తేదీ వరకూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సినీనటుడు, ఆలయ చైర్మన్ డాక్టర్ మోహన్‌బాబు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం మన్యుసూక్త సహిత హనుమాన్ గాయతి హోమం, రామాయణం ఉత్తరకాండ ప్రవచనం నిర్వహించినట్లు వివరించారు. 21న సీతారామస్వామి మూల విరాట్‌కు విశేష నదీసాగర జలాలతో అభిషేకం అనంతరం సీతారామస్వామి శాంతి కల్యాణం, 22న సప్తవిధ పుష్పార్చన, సీతరామ నగర రథయాత్ర, శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ వేడుకల కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, పాలక మండలి కోశాధికారి, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ, నటుడు బాలాజీ, నిర్మాత ఆదిశేషగిరిరావు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులకు అవార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

బంజారాహిల్స్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): విద్యా వ్యవస్థలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యా సంస్థలకు, విశిష్ట సేవలందిస్తున్న ఉపాధ్యాయులకు అంబిషన్స్ ఎడ్యుకేషన్ కెరీర్ కౌన్సెలర్స్ ఎక్సలెన్సీ-24 అవార్డుల ప్రదానోత్సవం శనివారం బంజారాహిల్స్‌లోని హోటల్ రాడిసన్ బ్లూలో నిర్వహించారు. అనురాగ్ విశ్వవిద్యాలయం చైర్మన్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, అవినాష్ కాలేజీ చైర్మన్ అవినాష్, బెంగళూరుకు చెందిన హెచ్‌ఎస్‌టీ కాలేజ్ చైర్మన్ డాక్టర్ జయప్రకాష్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యాసంస్థల యజమానులు, ఉపాధ్యాయులకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. గతంలో తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిందే విద్యార్థులు నేర్చుకునే వారని గుర్తు చేశారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో రావడంతో విద్యార్థుల సందేహాలను తీర్చడం ఉపాధ్యాయులకు కొత్త సవాలు ఎదురవుతున్నాయన్నారు. కానీ ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అనుగుణంగా పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ బోధనలో మార్పులు తెస్తున్నారని చెప్పారు.


కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి

బంజారాహిల్స్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్‌ను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జరిగిన పార్లమెంట్ సమావేశం నిమిత్తం ఆయన క్యాంపు కార్యాలయం నుంచి కార్యకర్తలతో కలిసి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో కార్యకర్తలంతా సైనికుల్లా పని చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మరింత మెజారిటీ తెచ్చేందుకు పని చేయాలన్నారు. కార్పొరేటర్ రాజ్‌కుమార్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణపై కమిటీలతో కాలయాపన చేయొద్దు'

పంజాగుట్ట, జనవరి 20(ఆంధ్రజ్యోతి): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి కోసమే ఎస్సీ వర్గీకరణపై బీజేపీ ప్రభుత్వం కమిటీ వేసిందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. వర్గీకరణ, మాదిగలపై చిత్తశుద్ధి లేని బీజేపీ ప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేయడం తగదని, ఇంతకుముందే రెండు కమిటీలను కేంద్ర ప్రభుత్వం వేసిందన్నారు. జస్టిస్ రామచంద్రరాజు, ఉషా మెహ్రా కమిషన్ల నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలనే ప్రధాన డిమాండ్‌తో ఫిబ్రవరి 5, 6వ తేదీల్లో మాదిగ జేఏసీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. మాదిగలను ఏకం చేస్తామన్నారు.


మాట్లాడుతున్న టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలి

- **టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్**

రాంనగర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాజ్యాంగ సవరణ చేసి పార్లమెంట్‌లో పెట్టకుండా కమిటీలు అంటూ కాలయాపన చేయడం బీజేపీ ప్రభుత్వానికి తగదని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వర్గీకరణ నెరవేర్చకుండా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కాలయాపన చేస్తున్నాయని వాపోయారు. మాదిగలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ మల్లేష్, గణేష్, కృష్ణ యాదగిరి, శ్యామ్‌రావు, రాజేష్, హన్మంతు, కొల్లూరు వెంకట్, ఎల్.నాగరాజ్, కె.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మహిళా కమిషన్ నిర్వీర్యం

అబ్దుల్లాపూర్‌మెట్‌లో వివాహితహత్య కేసులో నిందితుడికి బెయిల్ ఇవ్వొద్దు
మహిళ, ట్రాన్స్‌జెండర్స్ సంఘాల జేఏసీ


మాట్లాడుతున్న పీఓడబ్ల్యూ నాయకురాలు వి.సంధ్య

పంజాగుట్ట, జనవరి 20(ఆంధ్రజ్యోతి): నగర శివారు అబ్దుల్లాపూర్‌మెట్ పీఎస్ పరిధిలో ఇటీవల జరిగిన మహిళ దారుణంగా హత్య ఘటనలో నిందితుడికి కఠిన శిక్షపడే వరకూ బెయిల్ ఇవ్వొద్దని మహిళ, ట్రాన్స్‌జెండర్స్ సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామని జేఏసీ నాయకులు తెలిపారు. గడిచిన పదేళ్లలో రాష్ట్రంలో మహిళా కమిషన్ నిర్వీర్యమైందని వారు ఆరోపించారు. జేఏసీ, అంకురం మహిళా, శిశు అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశంలో పీఓడబ్ల్యూ నాయకురాలు వి.సంధ్య, జేఏసీ నాయకులు కె.సత్యవతి, కృష్ణకుమారి, ఖలీదా పర్వీన్, గోపిశంకర్, సునిత్, సజయ, సుమిత్ర తదితరులు మాట్లాడారు. ఈ ఘటనలో నిజానిజాలను వెలుగులోకి తేవడానికి జేఏసీ తరుపున నిజనిర్ధారణ కమిటీ వేసి సంఘటన స్థలానికి వెళ్లి సమాచారం సేకరించి, వాస్తవాలు తెలుసుకున్నామన్నారు. వాటి వివరాలను వారు వెల్లడించారు. అబ్దుల్లాపూర్‌మెట్ జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో నివాసం ఉంటున్న పుష్పలతను విజయ్‌కుమార్ ప్రేమించి పెళ్లి చేస్తున్నాడని తెలిపారు. వివాహం చేసుకున్న తర్వాత ఆమెకు కష్టాలు మొదలయ్యాయని, 15 ఏళ్లగా ఆమెను అనేక విధాలుగా వేధించాడన్నారు. అతడి వేధింపులు భరించలేక భర్తకు దూరంగా ఉంటూ పిల్లలను పోషించుకుంటున్నదన్నారు. తను పోలీసులను ఆశ్రయించినా భర్తలో మార్పు రాలేదన్నారు. చివరికి భర్త చేతిలో దారుణ హత్యకు గురైందని వాపోయారు. హత్య విషయంలో విజయ్‌కుమార్ చెప్పిన విషయాలన్నీ అవాస్తవాలని, పోలీసులు వాస్తవాలను సేకరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. నిందితుడికి కఠినశిక్ష పడే వరకూ తాము ఉద్యమిస్తామన్నారు. అనాథలైన ఆమె పిల్లలకు రెసిడెన్షియల్ హాస్టల్లో చదివించాలని, ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్న హింసను అదుపు చేయడానికి ప్రభుత్వం తన విధాన ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు గిరిజ, ఆశాలత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.


టిప్పర్ డ్రైవర్లు, కాంట్రాక్టర్లతో మాట్లాడుతున్న ప్రశాంతి

నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై వేస్తే జరిమానా

ఖైరతాబాద్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్ల పక్కన, అనుమతి లేని ప్రదేశాల్లో వేస్తే జరిమానా తప్పదని ఉప కమిషనర్ ప్రశాంతి టిప్పర్ డ్రైవర్లు, కాంట్రాక్టర్లను హెచ్చరించారు. శనివారం ఆమె ఖైరతాబాద్‌లోని సర్కిల్ కార్యాలయంలో భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, బిల్డర్లు, టిప్పర్ డ్రైవర్లతో పాటు డీఈలు, టౌన్ ప్లానింగ్ ఏసీపీలు, వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇప్పటి నుంచి అధికారులు రోడ్లపై గమనిస్తూ ఉంటారని, ఎక్కడ పడితే అక్కడ నిర్మాణ వ్యర్థాలు వేస్తే 50 వేల రూపాయల నుంచి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. టిప్పర్ డ్రైవర్లు, కాంట్రాక్టర్లు, బిల్డర్లు ఈ విషయమై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

గురువుల బోధనతో ప్రగతికి బాటలు

ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ చూడామణి



జయంతి ఉత్సవాల్లో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ చూడామణి

అల్వాల్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): లౌకికంగా గానీ, ఆధ్యాత్మికంగా గానీ పురోగతి పొందాలంటే సద్గురువుల మార్గదర్శనం తప్పక లభించాల్సిందేనని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త డాక్టర్ టీకే చూడామణి అన్నారు. ఓల్డ్ అల్వాల్‌లో వైష్ణవ సంప్రదాయ పరిరక్షణకు, ప్రచారానికి జీవితకాలం కృషి చేసిన స్వామినాథ దేశిక, శ్రీరంగ శఠకోప దేశిక, వెంకట నరసింహ దేశికుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న విశిష్ఠ ఉపన్యాస కార్యక్రమానికి రెండో రోజు శనివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఏ రంగంలో రాణించాలన్నా, ఆయా రంగాల్లో నిష్ణాతులైన గురువుల బోధనలను శ్రద్ధగా విని ఆచరించాలన్నారు. అప్పుడే ప్రగతిపథంలో పయనించగలుగుతామని చూడామణి పేర్కొన్నారు. నిర్వాహకులు సముద్రాల శఠగోపాచార్య మాట్లాడుతూ.. తరతరాలకు చెరగని నిధిగా విజ్ఞాన సంపదను మన పూర్వీకులైన ఆచార్యులు సమాజానికి గ్రంథస్థం చేసి సురక్షితంగా అందించారని, వాటిని అధ్యయనం చేసి ఆదర్శవంతమైన జీవనాన్ని గడుపాలన్నారు. ప్రాచీన విజ్ఞానాన్ని ఆధునిక యువతకు అందించేందుకు తాను 15 గ్రంథాలను రచించానని, ప్రముఖ దినపత్రికలలో వ్యాసాలు రచిస్తూ కాలమిస్ట్‌గా బాధ్యతలు కొనసాగిస్తున్నాని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు రసజ్ఞులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


నియామకపత్రం అందుకుంటున్న వంశీధర్‌గౌడ్

బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వంశీధర్‌గౌడ్

పంజాగుట్ట, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నీటిపారుదల శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా చేస్తున్న కే.వంశీధర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఎర్రమంజిల్‌లోని జలసౌధలో వంశీధర్ గౌడ్‌కు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రశేఖర్‌గౌడ్, మహిళా విభాగం అధ్యక్షురాలు రమ నియామకపత్రం అందజేశారు.

వయోవృద్ధులకు ఆటల పోటీలు


ఆటల పోటీల్లో వయోజనులు

సనత్‌నగర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ ఆసరా కమిటీ సర్కిల్-17 ఆధ్వర్యంలో శనివారం సీనియర్ సిటిజన్స్‌కు ఆటల పోటీలు నిర్వహించారు. వయోధికులకు జీకే, కారమ్స్, చెస్, బ్రిస్క్‌వాక్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించినట్లు సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షుడు కే.శేషతల్పశాయి తెలిపారు. ఈ ఆటల పోటీలకు ముఖ్యఅతిథిగా జీహెచ్‌ఎంసీ ఉపకమిషనర్ జగన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, పార్థసారథి, అనంతరెడ్డి, వై కె డి ప్రసాద్, జె.ప్రసాద్, నాగమణి, పద్మిని, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ డా.తమిళిసై సౌందరరాజన్ ఖైరతాబాద్ హనుమాన్ ఆలయ ప్రాంగణాన్ని శనివారం శుభ్రం చేశారు. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు మేరకు గవర్నర్ ఆలయాన్ని శుభ్రం చేశారు.
- హైదరాబాద్, ఆంధ్రజ్యోతి

రంజిత్‌రెడ్డి దోచుకునేందుకే వచ్చాడు

- **జిల్లాలో భూముల స్కాములన్నింటీలోనూ పాత్రధారే**
- **మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం, బీజేపీ నేతలు**

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి జిల్లాలో ఆస్తులు కొల్లగొట్టేందుకే వచ్చారని బీజేపీ నేతలు ఆరోపించారు. జిల్లాలోని పలు భూముల కుంభకోణాలతో పాటు రాష్ట్రంలో కోళ్లదాణా, కోడిగుడ్ల స్కామ్‌లకు ఆయనే సూత్రధారి అని ఆరోపించారు. శనివారం లక్డీకపూల్‌లో బీజేపీ నేత, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవియాదవ్ తదితరులు మాట్లాడారు. రియల్ ఎస్టేట్, సెటిల్‌మెంట్లు, దందాలు తప్పా ఆయన చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. రంజిత్‌రెడ్డికి స్థానిక సమస్యలపై అవగాహన లేదన్నారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మాత్రమే ఆయనకు తెలుసని విమర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నా ఆయన ఫామ్‌హౌస్‌కు మాత్రం కొత్త రోడ్డు వేసుకున్నారని తెలిపారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన నానక్‌రాంగూడ, గోపన్నపల్లి భూముల కుంభకోణాలతో పాటు ఫిల్మ్‌నగర్‌లో రూ.వందల కోట్ల దేవాలయ భూములు కొల్లగొట్టిన వ్యవహారంలో కూడా రంజిత్‌రెడ్డే సూత్రధారి అని విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్‌తో కలిసి హైదరాబాద్ శివార్లలో అనేక భూ దందాలు చేశారని, వీటన్నింటిపై తాము విచారణ కోరతామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైఖరి వల్లే హైదరాబాద్- బీజాపూర్ హైవే పనులు నిలిచిపోయాయని, రోడ్డు విస్తరణ పనులు ఆగిపోతే ఎంపీ రంజిత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇంత అసమర్థ ఎంపీని ఎక్కడా చూడలేదన్నారు. శంకరపల్లిలో డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో స్థానికులకు అన్యాయం జరిగితే ఆయన ఎక్కడున్నారన్నారు.

- **నోరు అదుపులో పెట్టుకోకుంటే తగిన శాస్తి చేస్తాం**

ఎంపీ రంజిత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని వారు హితవు పలికారు. లేదంటే తగిన శాస్తి చేయాల్సి ఉంటుందని బీజేపీ నేతలు హెచ్చరించారు. ఇటీవల మాజీ ఎంపీ విశ్వేశ్వరెడ్డిపై రంజిత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తక్షణమే క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రెండు రోజుల కిందట ఒక గ్రామ సర్పంచ్‌కి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరెడ్డి ఫోన్ చేసి తమ పార్టీ సిద్ధాంతాలు నచ్చితే బీజేపీలోకి రావాలని కోరారని చెప్పారు. దీనిపై రంజిత్‌రెడ్డి స్పందించిన తీరు సిగ్గుచేటన్నారు. డబ్బు, హోదాను చూసి అహంకారంతో వ్యవహరిస్తున్నారని ఆయనకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, పరిగి నేత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పార్కు చేసిన కానిస్టేబుల్ బైక్ చోరీ

యూసుఫ్‌గూడ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ఓ హాస్టల్ ముందు పార్కు చేసిన కానిస్టేబుల్ బైక్ చోరీ జరిగింది. ఈ సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వరంగల్ ప్రాంతానికి చెందిన కె.పృథ్వీరాజ్ డీజీపీ ఆఫీసులో పనిచేస్తూ మధురానగర్ మెట్రో స్టేషన్ సమీపంలోని భవ్య హాస్టల్‌లో ఉంటున్నాడు. ఈనెల 18వ తేదీ రాత్రి 9.30 గంటల ప్రాంతంలో తన ఏజీడీ రోడ్‌స్టార్ బైక్‌ను హాస్టల్ ముందు పార్కు చేసి మరుసటి రోజు ఉదయం 9 గంటలకు చూడగా తన బైక్ కనిపించలేదు. దీంతో మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.


ప్రదర్శనను ప్రారంభిస్తున్న కళాకారులు

సిక్స్ డైమెన్షన్స్ సీజన్-7 ఆర్ట్ షో

పంజాగుట్ట, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్ డివిజన్ మధురానగర్ హెచ్-బ్లాక్‌లోని ఎం.ఈశ్వరయ్య ఆర్ట్ గ్యాలరీలో సిక్స్ డైమెన్షన్స్ సీజన్-7 ఆర్ట్ షో శనివారం ప్రారంభమైంది. దేశంలోని విభిన్న నేపథ్యాలు అనుభవాలను కలిగి ఉన్న కళాకారులు తమిళనాడులోని రామేశ్వరం జిల్లాకు చెందిన శశిరేఖ, మోహన్ రాజు, నగరానికి చెందిన ఎంపీ రమణ, గురుచరణ్ కొనకొండల, నివేదిత చక్రవర్తి, సంగీత తమ చిత్రాలను ప్రదర్శించారు. ఈనెల 30వ తేది ఉదయం 11 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని ఆర్ట్ గ్యాలరీ నిర్వాహకుడు ఎం.సంజయ్ కుమార్ శనివారం తెలిపారు.

'కేసీఆర్ చేసిన తప్పిదాన్ని రేవంత్‌రెడ్డి చేయొద్దు'

పంజాగుట్ట, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి సామాజిక న్యాయ సూత్రాన్ని పాటించాలని, దళితులకు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించాలని వక్తలు డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన తప్పిదాన్ని రేవంత్ రెడ్డి చేయవద్దని వారు సూచించారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ అధ్యక్షతన శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాదిగలకు మరో మంత్రిపదవి, రెండు ఎంపీ, ఒక రాజ్యసభ సీటు, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించాలి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

చేనేత వస్త్రాలను ఆదరించాలి


భవ్యశ్రీ

హైదరాబాద్ సిటీ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): చేనేత వస్త్రాలు భారతీయ సంస్కృతికి అద్దం పడుతాయని, వాటిని అందరూ ఆదరించాలని సినీనటి భవ్యశ్రీ అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్-12లోని కళింగ కల్చరల్ హాల్‌లో గ్రామీణ హస్తకళా వికాస్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేషనల్ సిల్క్ ఎక్స్‌పోను శనివారం భవ్యశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు. నేటితరం యువతలో కూడా చాలామంది హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆదరిస్తున్నారన్నారు. చేనేతకారులు ఎంతో శ్రమతో రూపొందించే హ్యాండ్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులను ఆదరిస్తేనే వారి కష్టానికి ఫలితం దక్కుతుందన్నారు. ఎక్స్‌పో నిర్వాహకులు తిరుపతి సతీష్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ వరకు కొనసాగనున్న ప్రదర్శనలో దేశంలోని 14 నగరాలకు చెందిన చేనేతకారులు, వృత్తిదారులు తమ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతారన్నారు. సిల్క్, హ్యాండ్‌లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 50 వేల రకాల ఉత్పత్తులున్నాయని ఆయన పేర్కొన్నారు.

అయోధ్య రాముడికి పోచంపల్లి వస్త్రాలు


మగ్గం మీద పట్టు వస్త్రాలు నేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రాముడికి పోచంపల్లి పట్టువస్త్రాలు సమర్పించడం సంతోషంగా ఉందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని హనుమాన్ దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అయోధ్య రాముడికి సమర్పించనున్న పోచంపల్లి పట్టువస్త్రాల మగ్గంపై తయారీని ఎమ్మెల్యే ప్రారంభించారు. వస్త్రాలను ఈనెల 29వ తేదీన అయోధ్యకు తీసుకెళ్లి సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, ఆలయ ఈవో బాల్‌రాజు, బీఆర్‌ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, పి.శేఖర్, పుష్పలత, పద్మశాలి సంఘం ప్రతినిధులు, ఇరబత్తిని అనిల్‌కుమార్, జయరాజ్, బొమ్మెర్ల సతీష్, కేదార్, రాఘవేంద్ర, భువనేశ్వరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం ఉండాలి

యూసుఫ్‌గూడ: జాతీయ స్థాయిలో క్రీడలకు, క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం మరింతగా ఉండాల్సిన అవసరం ఉందని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం యూసుఫ్‌గూడ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో యూనిక్యూ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు ఏర్పాటు చేసిన జాతీయస్థాయి కరాటే పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనేక దేశాలు వివిధ క్రీడలను ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ గుర్తింపును పొందుతున్నాయని, మనదేశంలో క్రికెట్ క్రీడకు ఉన్నంత ప్రోత్సాహం మిగతా క్రీడలపై లేదని, ప్రభుత్వం కూడా ఆదిశగా పెద్దగా దృష్టి పెట్టకపోవటం బాధాకరమన్నారు. క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, విద్యార్థి దశ నుంచి తల్లిదండ్రులు క్రీడల పట్ల పిల్లలను ప్రోత్సహించాలన్నారు. క్రీడాకారులు ఇలాంటి పోటీలను వేదికగా చేసుకుని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తనవంతుగా ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ కరాటే పోటీలలో 10 రాష్ట్రాలకు చెందిన సుమారు వెయ్యి మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజేశ్వరి చౌహాన్, నరేష్, సహదేవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో మూడు కార్లు దగ్ధం


మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

బంజారాహిల్స్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడడంతో మూడు కార్లు దగ్ధమయ్యాయి. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 4లో సరిత అపార్ట్‌మెంట్ వద్ద కార్లు పార్క్ చేసి ఉన్నాయి. శనివారం ఓ కారులోంచి మంటలు చెలరేగాయి. ఆపై ఆ మంటలు పక్కనే ఉన్న రెండు కార్లకు విస్తరించాయి. దీంతో మూడు కార్లు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని భావిస్తున్నారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిర్మాతకు తెలియకుండా యూట్యూబ్‌లో సినిమా

బంజారాహిల్స్: నిర్మాతకు తెలియకుండా యూట్యూబ్‌లో సినిమా అప్‌లోడ్ చేసిన తమ్మడ మీడియాపై పోలీసులు కేసు నమోదు చేశారు. శ్రీనగర్‌కాలనీకి చెందిన సింగిరెడ్డి కృష్ణారెడ్డి సినీ డిస్ట్రిబ్యూటర్. ఆయన 2016లో డబ్బింగ్ సినిమా త్రిష అలియాస్ నయనతార సంబంధించిన అన్ని హక్కులు కొనుగోలు చేశాడు. కొద్ది రోజులకు షాలీమార్ వీడియో కంపెనీ, తమ్మడ మీడియా నిర్వాహకుడు అశ్వక్ సినిమాను యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశాడు. విషయం తెలుసుకున్న కృష్ణారెడ్డి కోర్టు ద్వారా నోటీసులు పంపించినప్పటికీ అవి చేరలేదు. దీంతో యూట్యూబ్‌లో సినిమా అప్‌లోడ్ చేయడం వల్ల తాను తీవ్ర ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని పేర్కొంటూ కృష్ణారెడ్డి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు సెక్షన్ 420, కాపీ యాక్ట్ 36 కింద కేసు నమోదు చేసుకున్నారు.

యువతి ఫొటోలు వాట్సాప్‌లో పెట్టి వేధింపులు

బంజారాహిల్స్: యువతి ఫొటోలు వాట్సాప్‌లో పెట్టి వేధింపులకు గురి చేస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిలింనగర్‌కు చెందిన యువతి తన భర్త మరణించాక చాణక్య అనే వ్యక్తితో సహజీవనం చేసింది. ఇద్దరి మధ్య విబేధాలు తలెత్తడంతో అతడితో విడిగా ఉంటోంది. ఇదిలా ఉండగా చాణక్య ఆమెతో ఉన్న ఫొటోలను వాట్సాప్ ద్వారా యువతి స్నేహితులకు పంపిస్తున్నాడు. ఈ వ్యవహారంపై యువతి చాణక్యను నిలదీయగా బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో తనను మానసికంగా వేధింపులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

బిగ్‌బాస్‌లో అవకాశం కల్పిస్తానని మోసం

బంజారాహిల్స్: బిగ్‌బాస్‌లో నటించే అవకాశం కల్పిస్తానని నమ్మబలికి మహిళా యాంకర్‌ను మోసం చేసిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. కొత్తగూడెంకు చెందిన ఎ.స్వప్న యాంకర్. శ్రీనగర్ కాలనీలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటుంది. బిగ్‌బాస్ షోలో నటించాలని ఉందని తన స్నేహితుడు సత్యకు చెప్పింది. బిగ్‌బాస్ వ్యవహారం అంతా తమిలిరాజు చూస్తున్నాడని చెప్పాడు. గతేడాది ఆమెను తమిలిరాజుకు పరిచయం చేశాడు. స్వప్నకు అవకాశం కల్పిస్తానని చెప్పిన తమిలిరాజు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కోరాడు. ప్రకటలను, కాస్ట్యూమ్స్ కోసం ఈ డబ్బు వినియోగించనున్నట్లు చెప్పాడు. నమ్మిన స్వప్న పలు దఫాలుగా తమిలిరాజుకు 2.50 లక్షల రూపాయలు పంపించింది. కానీ బిగ్‌బాస్‌లో అవకాశం దక్కలేదు. తన డబ్బు తిరిగి ఇచ్చేయాలని ఆమె పలు మార్లు కోరినా తమిలిరాజు పట్టించుకోలేదు. దీంతో ఆమె జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించగా వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువకులపై దాడి చేసిన రౌడీషీటర్‌పై కేసు

యూసుఫ్‌గూడ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ముగ్గురు యువకులపై దాడి చేసిన రౌడీషీటర్‌పై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎల్లారెడ్డిగూడలో నివసించే కార్తిక్ (విద్యార్థి), పి.ధీరజ్ ఎం.వంశీ (ప్రైవేట్ ఉద్యోగులు)నటరాజ్ ఈనెల 19వ తేదీ అర్ధరాత్రి తాము ఉంటున్న నూరున్నీసా అపార్ట్‌మెంట్‌లో ఉన్నారు. ఆ సమయంలో వారు ఉన్న గది వెంటిలేటర్‌పై గుర్తు తెలియని వ్యక్తులు రాళ్ల విసిరటంతో అద్దాలు పగిలిపోయాయి. దీంతో కార్తిక్ చేతికి గాయం అయింది. వెంటనే వారు బయటకు వచ్చి చూడగా నిమా అపార్ట్‌మెంట్స్ వద్ద ఒక వ్యక్తి నిలబడి కనిపించాడు. అతనిని ఎవరు రాళ్ల విసిరారు అని అడుగుతూ ఉండగా తన్ను ఖాన్ అనే రౌడీషీటర్ వచ్చి దుర్భాషలాడుతూ వారిపై దాడి చేయటంతో పాటు చంపుతానని బెదిరించాడు. గాయాలపాలైన బాధితులు శనివారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



మగ్గం మీద వస్త్రాలు నేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అయోధ్య రాముడికి పోచంపల్లి వస్త్రాలు

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): అయోధ్య రాముడికి పోచంపల్లి పట్టు వస్త్రాలను సమర్పించడం చాలా సంతోషదాయకమని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. శనివారం సనత్‌నగర్‌లోని హనుమాన్ ఆలయంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో అయోధ్య రాముడికి సమర్పించనున్న పోచంపల్లి పట్టు వస్త్రాలను మగ్గంపై తయారీని ఎమ్మెల్యే శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. వస్త్రాలను ఈనెల 29న అయోధ్యకు తీసుకెళ్లి సమర్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, ఆలయ ఈఓ బాల్‌రాజు, బీఆర్ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, పి.శేఖర్, పుష్పలత, పద్మశాలీ సంఘం ప్రతినిధులు, ఇరబత్తిని అనిల్‌కుమార్, జయరాజ్, బొమ్మెర్ల సతీష్, కేదార్, రాఘవేంద్ర, భువనేశ్వరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రామమందిర నిర్మాణం స్వాభిమాన సంకేతం

మారేడుపల్లి, జనవరి 20(ఆంధ్రజ్యోతి): అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం ప్రతీ భారతీయుడి స్వాభిమానానికి సంకేతం అని కంటోన్మెంట్ బోర్డు మెంబర్ జె.రామకృష్ణ అన్నారు. శనివారం కంటోన్మెంట్ బోర్డు 5వ వార్డు ఈస్ట్ మారేడుపల్లిలో గల మహర్షి వాల్మీకి ఆలయంలో స్వచ్ తీర్థ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జె.రామకృష్ణ మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, రామమందిరం ప్రారంభిస్తున్న శుభ తరుణంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆలయాలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సమాజ్ వారు, సతీష్, రణ్వీర్, రాజు, వినోద్, అజయ్, మనోజ్, మహేశ్, రాజ్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ మఠంలో జంపన్న ప్రతాప్ పూజలు

మారేడుపల్లి, జనవరి 20(ఆంధ్రజ్యోతి) : అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకుని మహేంద్ర హిల్స్‌లోని శ్రీకృష్ణమఠంలో శ్రీ కృష్ణ భక్తి ఫౌండేషన్‌లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. నవ మాన హోమ పూజలతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. రామ తారఖ నామ హోమ పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కృష్ణ భక్తి ఫౌండేషన్ అధ్యక్షుడు అనంతకృష్ణ, ప్రతినిధులు శ్రీనివాస్ పాడికాయ, హరీష్ కళ్యాణి, విక్రం, గణేష్‌రావు, మూర్తి పాల్గొన్నారు.

స్వచ్ఛతీర్థ్ అభియాన్

చిలకలగూడ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛతీర్థ్ అభియాన్‌లో భాగంగా శనివారం మెట్టుగూడ ఆలుగడ్డబావి వీరాంజనేయస్వామి ఆలయంలో బీజేపీ నాయకుడు రాజేష్ ఆధ్వర్యంలో చెత్త చెదారం తొలగించి ఆలయాన్ని పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బీజేపీ కార్యకర్తలు శ్రీను, సుధాకర్, నర్సింగ్, భానుమతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

● పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్కా కొమరయ్య

తిరుమలగిరి, జనవరి 20(ఆంధ్రజ్యోతి): పేద వర్గాలు ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్కా కొమరయ్య అన్నారు. శనివారం లోతుకుంటలో తన ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా లోతుకుంట, ప్రగతినగర్‌లో ఉచిత హెల్త్ క్యాంప్‌లను నిర్వహించామని అన్నారు. ఉచితంగా మందులు, పండ్లు పంపిణీ చేశామన్నారు. బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ జేవీ.నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌రావుకు వివేకానంద సేవా పురస్కారం

చిలకలగూడ, జనవరి 20(ఆంధ్రజ్యోతి): సమాజసేవలో కృషికి గాను చిలకలగూడకు చెందిన ఎంసీఆర్ ప్రజాసేవ అధ్యక్షుడు ఎం. చంద్రశేఖర్‌రావు స్వామి వివేకానంద పురస్కారం అందుకున్నారు. నవభారతి ఫౌండేషన్ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశేష కృషికి గాను తెలంగాణ సారస్వత పరిషత్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్. బండా ప్రకాష్, శాసన మండలి సభ్యుడు బొగ్గారపు దయానంద్, సినీ నటుడు బాబుమోహన్‌లు ప్రత్యేక అతిథులుగా పాల్గొని వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన 15మందికి స్వామి వివేకానంద సేవా పురస్కారాలు అందజేశారు.

రంజిత్‌రెడ్డి దోచుకునేందుకే వచ్చాడు

● జిల్లాలో భూముల స్కాములన్నింటిలోనూ పాత్రధారే

● మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం, బీజేపీ నేతలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి జిల్లాలో ఆస్తులు కొల్లకొట్టేందుకే వచ్చారని బీజేపీ నేతలు ఆరోపించారు. జిల్లాలోని పలు భూముల కుంభకోణాలతో పాటు రాష్ట్రంలో కోళ్లదాణ, కోడిగుడ్ల స్కామ్‌లకు ఆయనే సూత్రధారి అని ఆరోపించారు. లక్డీకపూల్‌లో శనివారం బీజేపీ నేత, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నంతో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవియాదవ్ మాట్లాడారు. రియల్ ఎస్టేట్ సెటిల్‌మెంట్లు, దందాలు తప్పా ఆయన చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. రంజిత్‌రెడ్డికి స్థానిక సమస్యలపై అవగాహన లేదని అన్నారు. బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మాత్రమే ఆయనకు తెలుసని విమర్శించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో రోడ్లన్నీ అస్తవ్యస్తంగా ఉన్నా ఆయన ఫామ్‌హౌస్‌కు మాత్రం కొత్త రోడ్డు వేసుకున్నారని ఎద్దేవా చేశారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన నానక్‌రాంగూడ, గోపన్నపల్లి భూముల కుంభకోణాలతో పాటు ఫిల్మ్‌నగర్‌లో రూ.వందల కోట్ల దేవాలయ భూములు కొల్లకొట్టిన వ్యవహారంలో కూడా రంజిత్‌రెడ్డే సూత్రధారి అని విమర్శించారు. మాజీ మంత్రి కేటీఆర్‌తో కలిసి హైదరాబాద్ శివార్లలో అనేక భూదందాలు చేశారని, వీటన్నింటిపై తాము విచారణ కోరతామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వైఖరి వల్లే హైదరాబాద్ - బీజాపూర్ హైవే పనులు నిలిచిపోయాయని, రోడ్డు విస్తరణ పనులు ఆగిపోతే ఎంపీ రంజిత్‌రెడ్డి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇంత అసమర్థ ఎంపీని ఎక్కడా చూడలేదన్నారు.

నోరు అదుపులో పెట్టుకోకుంటే తగిన శాస్తి చేస్తాం

ఎంపీ రంజిత్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని వారు హితవు పలికారు. లేదంటే తగిన శాస్తి చేయాల్సి ఉంటుందన్ని బీజేపీ నేతలు హెచ్చరించారు. ఇటీవల మాజీ ఎంపీ విశ్వేశ్వరరెడ్డిపై రంజిత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల కిందట ఒక గ్రామ సర్పంచ్‌కి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి ఫోన్ చేసి తమ పార్టీ సిద్ధాంతాలు నచ్చితే బీజేపీలోకి రావాలని కోరారని చెప్పారు. దీనిపై రంజిత్‌రెడ్డి స్పందించిన తీరు సిగ్గుచేటన్నారు. డబ్బు, హోదాను చూసి అహంకారంతో వ్యవహరిస్తున్నారని ఆయనకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, చేవెళ్ల కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, పరిగి నేత పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలి

● టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్

రాంనగర్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు రాజ్యాంగ సవరణ చేసి పార్లమెంట్‌లో పెట్టకుండా కమిటీలు అంటూ కాలయాపన చేయడం బీజేపీ ప్రభుత్వానికి తగదని టీఎస్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం విద్యానగర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వర్గీకరణ నెరవేర్చకుండా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కాలయాపన చేస్తున్నాయని వాపోయారు. మాదిగలపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్‌లో వర్గీకరణ బిల్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డాక్టర్ మల్లేష్, గణేష్, కృష్ణ యాదగిరి, శ్యామ్‌రావు, రాజేష్, హన్మంతు, కొల్లూరు వెంకట్, ఎల్.నాగరాజ్, కె.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత పైపులైన్ల నిర్మాణంతో

సమస్య తీరేనా..?



అంతర్గత పైపులైన్‌ల కోసం తెచ్చిన పైపులు

- ప్రధాన పైపులైన్ మార్చాలని బస్తీవాసుల విజ్ఞప్తి
- సిల్ట్ చాంబర్‌లు లేకపోవడంతో డ్రైనేజీ సమస్య
- రెజిమెంటల్‌బజార్ వాసులకు తీరని మురుగు నీటి సమస్య

రెజిమెంటల్‌బజార్, జనవరి 20(ఆంధ్రజ్యోతి) : బస్తీవాసులు మురుగు నీటితో సహవాసం చేస్తున్నారు. రోజు మ్యాన్‌హోల్‌లు పొంగిపొర్లుతున్నా డ్రైనేజీ నీటితో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. మంచినీటి సంపులు డ్రైనేజీ నీటితో నిండిపోయి దుర్గంధంగా మారుతున్నాయి. మోండా డివిజన్ రెజిమెంటల్‌బజార్ వాసులకు డ్రైనేజీ సమస్య శాపంగా మారింది. ప్రధానంగా ఇక్కడ పెద్ద సంఖ్యలో హోటల్‌లు, లాడ్జీలు ఉండటం వాటికి సిల్ట్ చాంబర్‌లు లేకపోవడంతో సానిటరీ నాప్‌కిన్‌లు, కండోమ్‌లు, వ్యర్థ పదార్థాలు నేరుగా డ్రైనేజీ పైపులైన్లలో కలుస్తుండడంతో డ్రైనేజీ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని బస్తీవాసులు వాపోతున్నారు. దీనికి తోడు ప్రధాన పైపులైన్ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల మురుగు నీరు సాఫీగా వెళ్లలేక మ్యాన్‌హోల్‌లు పొంగిపొర్లుతున్నాయని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు. గతంలో గోల్డెన్ కేఫ్ నుంచి గురుద్వారా వరకు నూతన పైపులైన్ వేసి వదిలేశారు. గురుద్వార నుంచి 31 బస్టాప్ వరకు అప్పుడే నూతన పైపులైన్ పొడిగించి ఉంటే ఈ సమస్య రాకపోయేదని పాత లైన్‌కు కలుపడం వల్ల మురుగునీటి సమస్య పరిష్కారం కాలేదని బస్తీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సిల్ట్ చాంబర్‌లు లేని వారిపై చర్యలు తీసుకోవాలి..

లాడ్జీలు, హోటల్ నిర్వాహకులు సిల్ట్ చాంబర్‌లు ఏర్పాటు చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బస్తీవాసులు కోరుతున్నారు. సిల్ట్ చాంబర్‌లతో కొంత మేరకు డ్రైనేజీ సమస్య పరిష్కారమవుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. డబ్బులు సంపాదించుకునేది వ్యాపారులు, కష్టాలు బస్తీవాసులకు అంటు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అంతర్గత పైపులైన్లతో సమస్య పరిష్కారం కాదు..

ప్రధాన పైపులైన్ సామర్థ్యం పెంచకుండా అంతర్గత పైపులైన్‌లు మారిస్తే ప్రయోజనం ఉండదని బస్తీవాసులు అంటున్నారు. గురుద్వారా నుంచి 31బస్టాపు వెనుక ఉన్న నాలాలో కలిసే డ్రైనేజీ పైపులైన్ సమస్యను పరిష్కరించకుండా అంతర్గత పైపులైన్‌లు వేస్తే ఏమి ప్రయోజనం ఉంటుందని బస్తీవాసులు ప్రశ్నిస్తున్నారు. సుమారు 20ఫీట్ల లోతులో ఉన్న మెయిన్ పైపులైన్‌ను చివరకు కేవలం రెండు ఫీట్లతో ఉన్న నాలాలో అనుసంధానం చేయడం వల్ల డ్రైనేజీ సమస్య ఏర్పడుతుందని బస్తీవాసులు వాపోతున్నారు.

పదకొండు గల్లీల్లో నూతన పైపులైన్‌లు..

రెజిమెంటల్‌బజార్‌లో ఉన్న 11 అంతర్గత వీధుల్లో ఉన్న డ్రైనేజీ పైపులైన్ లు మార్చడానికి జీహెచ్ఎంసీ పనులు చేపట్టింది. ఒక లైన్‌లో పైపులైన్ పూర్తి కాగా మరో నాలుగు లైన్‌లకు పైపులు తెచ్చిపెట్టారు. తర్వాత మిగతా 6లైన్లలో కూడా కొత్త పైపులైన్‌లు వేయనున్నారు. కొత్త పైపులైన్‌లు వేయడం వల్ల డ్రైనేజీ సమస్య పరిష్కారం కాదని ముందుగా ప్రధాన పైపులైన్ సామర్థ్యం పెంచి నూతన పైపులైన్ వేయాలని బస్తీవాసులు కోరుతున్నారు.

ఎయిర్‌టెక్ మెషిన్ కాంట్రాక్టర్లకు ఆదాయం..

డ్రైనేజీ మ్యాన్‌హోల్ పొంగడం స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఎయిర్‌టెక్ మిషిన్‌తో శుభ్రం చేస్తున్నారు. మళ్లీ నాలుగు రోజులు పోతే మళ్లీ పొంగడం మళ్లీ క్లీనింగ్ చేయడం పరిపాటిగా మారింది. దీంతో ఎయిర్‌టెక్ యంత్రాల గుత్తేదారులకు ఆదాయ వనరుగా మారి ప్రజాధనం వృథా అవుతుందని బస్తీవాసులు ఆరోపిస్తున్నారు.

పాతలైన్‌కు కలపడం వల్ల సమస్య



ఐదు, ఆరు సంవత్సరాల క్రితం గోల్డెన్ కేఫ్ నుంచి గురుద్వార వరకు నూతన పైపులైన్ వేశారు. పైపులైన్ నాలాలో కలపకుండా గతంలో ఉన్న లైన్‌కు కలపడం వల్ల సమస్య పరిష్కారం కాలేదు. ఇప్పటికే కోటి రూపాయలు ఖర్చు పెట్టారు. మళ్లీ లోపల వీధుల్లో పైపులైన్‌లు వేసి ప్రధాన పైపులైన్‌కు అనుసంధానం చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదు. ప్రధాన పైపులైన్ మారిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. లేకుంటే డ్రైనేజీ సమస్య తప్పదు.

-గౌరిశంకర్, రెజిమెంటల్‌బజార్

సిల్ట్ చాంబర్‌లు నిర్మించే స్థలం లేదు..

లాడ్జీలు, హోటల్ నుంచి వచ్చే వ్యర్థాల వల్ల డ్రైనేజీ సమస్య ఏర్పడుతుంది. పైపులైన్ సామర్థ్యం పెంచినా వ్యర్థాలు చేరితే డ్రైనేజీ సమస్య ఏర్పడుతుంది. ఎన్నిసార్లు చెప్పినా సిల్ట్ చాంబర్లు నిర్మించుకోవడం లేదు. కొన్ని హోటల్‌లు, లాడ్జీల వద్ద సిల్ట్ చాంబర్‌లు నిర్మించే స్థలం లేదు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఎయిర్‌టెక్ యంత్రాలతో మ్యాన్‌హోల్‌లు శుభ్రం చేస్తున్నాం.

- హకీం, మేనేజర్ జీహెచ్ఎంసీ

వందశాతం ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉండాలి

● కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్ సిటీ, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి ఉపాధ్యాయుడికి తమ సబ్జెక్టులో వందశాతం ఫలితాలు సాధిస్తామనే నమ్మకం ఉండాలని హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం ఏసీ గార్డ్స్‌లోని హోలీమేరి, సికింద్రాబాద్‌లోని కీస్ ఉన్నత పాఠశాలల్లో జిల్లాలోని గణితం, సైన్స్ టీచర్లకు ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సబ్జెక్టు టీచర్లు తమ క్లాసులో ఒక్కరు కూడా ఫెయిల్ కాకుండా చూసుకోవాలని, ఎంత వెనకబడిన విద్యార్థి అయినా అతడిపై దృష్టి సారిస్తే తప్పకుండా పాస్ అవుతాడన్నారు. గత ఫలితాల్లో గణితం, సైన్స్‌లో తక్కువ మంది ఫెయిలయ్యారని, ఈసారి వందశాతం సాధించాలన్నారు. రిసోర్స్‌పర్సన్లు చెప్పే మెళకువలను పిల్లలకు బోధిస్తే విద్యార్థులందరూ పాస్ అవుతారన్నారు. రానున్న 60 రోజుల్లో మాక్ టెస్టులు, స్లిప్ టెస్టులు ఎక్కువగా నిర్వహించి పరీక్షలకు సన్నద్ధులను చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రోహిణి, డిప్యూటీ డీఈఓలు, సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురువుల బోధనతో ప్రగతికి బాటలు

● ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ చూడామణి



మాట్లాడుతున్న ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ టి.కె. చూడామణి

అల్వాల్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): లౌకికంగా కానీ ఆధ్యాత్మికంగా కానీ పురోగతిని పొందాలంటే సద్గురువుల మార్గదర్శనం తప్పక లభించాల్సిందేనని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ప్రవచనకర్త డాక్టర్ టి.కె. చూడామణి అన్నారు. ఓల్డ్ అల్వాల్‌లో శ్రీవైష్ణవ సంప్రదాయ పరిరక్షణకు, ప్రచారానికి జీవితకాలం కృషి చేసిన స్వామినాథ దేశిక, శ్రీరంగ శఠకోప దేశిక, వెంకట నరసింహ దేశికుల జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న విశిష్ఠ ఉపన్యాస కార్యక్రమానికి రెండో రోజు శనివారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఏ రంగంలో రాణించాలన్నా, ఆయా రంగాల్లో నిష్ణాతులైన గురువుల బోధనలను శ్రద్ధగా విని, వాటిని ఆచరించాలి. అప్పుడే ప్రగతిపథంలో పయనించగలుగుతామని చూడామణి పేర్కొన్నారు. నిర్వాహకులు సముద్రాల శఠగోపాచార్య మాట్లాడుతూ తరతరాలకు చెరగని నిధిగా విజ్ఞాన సంపదను మన పూర్వీకులైన ఆచార్యులు సమాజానికి గ్రంథస్థం చేసి సురక్షితంగా అందించారని, వాటిని అధ్యయనం చేసి ఆదర్శవంతమైన జీవనాన్ని గడుపాలన్నారు. ప్రాచీన విజ్ఞానాన్ని ఆధునిక యువతకు అందించేందుకు తాను 15 గ్రంథాలను రచించానని, ప్రముఖ దినపత్రికలలో వ్యాసాలను రచిస్తూ కాలమిస్ట్‌గా బాధ్యతలు కొనసాగిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భక్తులు రసజ్ఞులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేపు శ్రీరామ పట్టాభిషేకం



సమావేశంలో మాట్లాడుతున్న సినీనటుడు, ఫిలింనగర్ దైవ సన్నిధానం చైర్మన్ డాక్టర్ మోహన్‌బాబు

బంజారాహిల్స్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): అయోధ్య శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన పురస్కరించుకొని విశాఖ శారదాపీఠ పాలిత ఫిలింనగర్ దైవసన్నిధానంలో కోదండరామస్వామి దేవాలయంలో 22వ తేదీ వరకూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు సినీనటుడు, ఆలయ చైర్మన్ డాక్టర్ మోహన్‌బాబు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శనివారం మన్యుసూక్త సహిత హనుమాన్ గాయత్రిహోమం, రామాయణం ఉత్తరకాండ ప్రవచనం నిర్వహించినట్టు వివరించారు. 21న సీతారామస్వామి మూల విరాట్‌కు విశేష నదీసాగర జలాలతో అభిషేకం అనంతరం సీతారామస్వామి శాంతి కల్యాణం, 22న సప్తవిధ పుష్పార్చన, సీతరామ నగర రథయాత్ర, శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ వేడుకల కోసం ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశం సినీ రచయిత పరుచూరి గోపాలకృష్ణ, ఆలయ పాలక మండలి కోశాధికారి, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ, నటుడు బాలాజీ, నిర్మాత ఆదిశేషగిరిరావు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి



రాఘవయ్యకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జీ.ఎం. ఎ.కె. జైన్

చిలకలగూడ, జనవరి 20(ఆంధ్రజ్యోతి): రైల్వే ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ నూతన ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మర్రి రాఘవయ్య తెలిపారు. సికింద్రాబాద్, న్యూబోయిగూడ రైల్ కళారంగ్‌లో మూడు రోజుల పాటు 32వ ద్వైవార్షిక సర్వసభ్య మండలి సమావేశాలు నిర్వహించారు. సమావేశాల్లో న్యూపెన్షన్ స్కీమ్ రద్దు, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, రన్నింగ్ స్టాఫ్‌కి మెరుగైన సౌకర్యాల కల్పన, రైల్వే ఆస్పత్రుల్లో డాక్టర్లు, పారా మెడికల్ స్టాఫ్ ఖాళీలు భర్తీ చేసి మెరుగైన వైద్య సేవలు అందజేయటానికి చర్యలు చేపట్టాలని తీర్మానాలు చేసినట్లు, నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మీడియా ప్రతినిధి షేక్ రవూఫ్ తెలిపారు. అధ్యక్షుడు ఎ. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదం సంతోష్, ఉపాధ్యక్షుడు జి.మోహన్‌రావు, సహాయ కార్యదర్శులుగా భరణీ భానుప్రసాద్, రుద్రారెడ్డి, షేక్ రవూఫ్, వై. భుజంగరావు, కోశాధికారిగా సీ.పీ.ఎస్. శర్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

రామోజీఫిల్మ్ సిటీ ప్రమాదంపై దర్యాప్తు

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి) : నగర శివారు రామోజీ ఫిల్మ్ సిటీలో గురువారం రాత్రి వెస్టేక్స్ ఏషియా కంపెనీ సిల్వర్‌జూబ్లీ వేడుకల్లో జరిగిన ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనలో ఆ కంపెనీ సీఈవో సంజయ్‌షా మృతి చెందగా.. ప్రెసిడెంట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ప్రమాదానికి గల కారణాలపై అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. అసలు ఏరియల్ యాక్ట్ తీగలు తెగడానికి గల కారణాలను అన్వేషిస్తున్నారు. ఈవెంట్ నిర్వాహకుల నిర్లక్ష్యంపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, స్టేజీపై ఏరియల్ యాక్టు ఏర్పాటు చేసిన క్రమంలో రూఫ్ క్లాంపులను సరిగ్గా అమర్చకపోవడంతోనే ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై విచారణ కోసం ఆర్‌అండ్‌బీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీ శాఖల అధికారులను కోరినట్లు తెలిసింది. అయితే, శుక్రవారం ఆర్‌అండ్‌బీ ఈ ఘటనా ప్రదేశాన్ని పరిశీలించినట్లు తెలిసింది. రెండు శాఖల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలిసే అవకాశం ఉంది.



ఏరియల్ యాక్టులో నుంచి కిందపడుతున్న వెస్టెక్స్ కంపెనీ సీఈవో, ప్రెసిడెంట్

సీఈవో మృతదేహం అప్పగింత..

ప్రమాదంలో మృతి చెందిన కంపెనీ సీఈవో సంజయ్‌షా మృతదేహాన్ని శుక్రవారం మధ్యాహ్నం మృతుడి కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. ప్రత్యేక కార్గో విమానంలో మృతదేహాన్ని ముంబైకి తరలించారు. ఈ ఘటనలో గాయపడిన కంపెనీ ప్రెసిడెంట్ రాజ్‌దాట్ల యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన పరిస్థితి విషమంగానే ఉన్నట్లు తెలిసింది.

నర్సింగ్ సీట్ల భర్తీలో ఒకే విధానాన్ని వర్తింపజేయాలి

● తెలంగాణ ఇండియన్ మెడికల్ అసోసియేషన్

రాంగోపాల్‌పేట్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): బీఎస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశానికి ఎంసెట్ లేదా నీట్ పరీక్ష రాసిన వారికి అర్హత కల్పించాలని కన్వీనర్, మేనేజ్మెంట్ కేటగిరిల వారికి ఒకే విధంగా నిబంధనలను ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఆదేశాలకు అనుగుణంగా వర్తింపజేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పి.కాళీ ప్రసాదరావు, కార్యదర్శి డాక్టర్ కె.విజయరావు, ఆర్థిక కార్యదర్శి డాక్టర్ రాజేంద్రకుమార్‌యాదవ్‌లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సికింద్రాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 121 నర్సింగ్ కళాశాలల్లో 6500 బీఎస్సీ నర్సింగ్ సీట్లు ఉన్నాయన్నారు. వాటిలో 4500 సీట్లు కన్వీనర్ కోటాలో ఉంటే మిగిలిన 2వేల సీట్లను మేనేజ్మెంట్ కోటాలో భర్తీ చేయాల్సి ఉందని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వారు ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఆదేశాలను పాటించకుండా కన్వీనర్ కేటగిరికి ఎంసెట్ ర్యాంకు, మేనేజ్మెంట్ కేటగిరికి నీట్ క్వాలిఫికేషన్ ఉండాలని నిబంధనలు జారీ చేసిందన్నారు. ఈ నిబంధనల వల్ల రాష్ట్రంలోని గిరిజన, వెనకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు నష్టం వాటిల్లుతోందని వాపోయారు. తమిళనాడు, కర్నాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాల విధంగా తెలంగాణ ప్రవేశాలకు అర్హత కల్పించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ ఎస్.ఎల్ కాంతారావు, ఐఆర్‌పీఎస్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.సుబ్బరాజు, ఎల్.ఎన్ సూర్యనారాయణ, జి.రాజారెడ్డి, జి.వి.వి సుదర్శన్‌రావు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ నుంచి కొమరెల్లికి ప్రత్యేక బస్సులు

రాంగోపాల్‌పేట్ : కొమరెల్లిలో జాతర సమీపిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసుల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ జనవరి 21 నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ఉదయం 8.30, మధ్యాహ్నం 1గంటలకు, సాయంత్రం 5.40 పికెట్ జూబ్లీ స్టేషన్ మీదుగా కొమరెల్లికి. అలాగే కొమరెల్లి నుంచి ఉదయం 10.50, మధ్యాహ్నం 3.30, సాయంత్రం 7.50లకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు, ఈ సదుపాయాన్ని కొమరెల్లికి వెళ్లే ప్రయాణికులు వినియోగించుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

వయోవృద్ధులకు ఆటల పోటీలు

సనత్‌నగర్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ ఆసరా కమిటీ సర్కిల్ 17 ఆధ్వర్యంలో శనివారం సీనియర్ సిటిజన్స్‌కు ఆటల పోటీలు నిర్వహించారు. వయోధికులకు జనరల్ నాలెడ్జి, క్యారమ్స్, చెస్, బ్రిస్క్‌వాక్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించినట్లు సర్కిల్ కమిటీ ఉపాధ్యక్షుడు కే శేషతల్పశాయి తెలిపారు. ఆటల పోటీలకు జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ జగన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్థసారథి, అనంతరెడ్డి, వై.కె.డి ప్రసాద్, జె.ప్రసాద్, నాగమణి, పద్మిని, రాజేశ్వరి పాల్గొన్నారు.


మహిళ అదృశ్యం



మారేడుపల్లి, జనవరి 20(ఆంధ్రజ్యోతి): జేబీఎస్‌లో బస్సు దిగి తన ఇంటికి వెళ్లే క్రమంలో దారి తప్పిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన మారేడుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండలో నివాసం ఉంటున్న కె.నరసమ్మ(55) సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంటలో ఉంటున్న తమ అమ్మవారి ఇంటికి ఈనెల 12న జేబీఎస్ నుంచి వెళ్లింది. తిరిగి నగరానికి రావడానికి ఈనెల 18న కరీంనగర్ డిపోలో బస్సు ఎక్కి మధ్యాహ్నం 2గంటలకు జేబీఎస్‌లో బస్సు దిగింది. అక్కడే ఉన్న ఓ రెస్టారెంట్లో భోజనం చేసింది. ఆమెకు నగరంలోని కల్లు కాంపౌండ్‌లో కల్లు తాగే అలవాటు ఉంది. వారం రోజులుగా ఆమె కల్లు తాగకపోవడంతో మతిస్థిమితం లేక బయటకు వెళ్లే క్రమంలో దారి తప్పి ఎక్కడికో వెళ్లిపోయింది. తన బ్యాగును సైతం రెస్టారెంట్లో వదిలి వెళ్లిపోయింది. బ్యాగులో ఉన్న ఆధార్ కార్డులో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా ఫోన్ చేయగా ఆమె కుమారుడు స్వామి రాజ్ లిఫ్ట్ చేశాడు. అతనికి ఆచూకీ దొరకకపోవడంతో తిరిగి మారేడుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు కింద కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వేలు కొరికిన వ్యక్తి అరెస్ట్

రాంగోపాల్‌పేట్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): తన వద్ద పనిచేయడానికి రావడం లేదనే కక్షతో ఓ వ్యక్తి వేలు కొరికిన నిందితుడిని సెక్రటేరియట్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అభిలాష్, గుజ్జారి సాయిశివలు ఇద్దరు భాగస్వామ్యంతో రోవి కస్టమ్స్ పేరుతో వ్యాపారాన్ని నిర్వహించే సమయంలో వీరి వద్ద శేఖర్‌రెడ్డి అనే వ్యక్తి టెక్నీషియన్‌గా పనిచేసేవాడు. కాగా అభిలాష్, గుజ్జారి సాయి శివలు విడిపోయి వేరువేరుగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. శేఖర్‌రెడ్డిని సాయి శివ తన వద్ద పనిచేయాలని తరచూ ఒత్తిడి తెచ్చేవాడు. ఈ క్రమంలో గత నెల 13వ తేదీన శేఖర్‌రెడ్డి తన సహ ఉద్యోగులతో కలిసి మెటీరియల్ కొనుగోలు చేయడానికి రాణీగంజ్ వచ్చాడు. అక్కడ శేఖర్‌రెడ్డిని చూసి ఆవేశంతో దాడి చేయడంతో పాటు చిటికెన వేలును కొరికి పారిపోయాడు. దీంతో శేఖర్‌రెడ్డి సెక్రటేరియట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొన్న పోలీసులు నిందితుడిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.



అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా పద్ధతి మార్చుకోవాలని సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ పురేందర్‌రెడ్డి. - సనత్‌నగర్, ఆంధ్రజ్యోతి